# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- సభాస్థలి పరిశీలన



మందమర్రిలో సీఎం సభ పై నాయకులకు సూచనలు చేస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మందమర్రి, అక్టోబర్ 27: శాసన సభ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 7న మందమర్రి పట్టణంలో నిర్వహించనున్న సీఎం కే.చంద్రశేఖర్ రావు ప్రజాశీర్వాద సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి బాల్క సుమన్ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలసి సభ నిర్వహించనున్న స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణను విప్ సుమన్ పరిశీలించారు. సభ కోసం గ్యాలరీల ఏర్పాటు, టెంట్లు, సభా వేదిక నిర్మాణంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద( అభివృద్ధి నివేదన) సభ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుందన్నారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులు నియోజకవర్గంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని, పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. సీఎం సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చే విధంగా చూడాలని ఆయన సూచించారు. సభా ప్రాంగణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కే ఓటు వేయండి

- ఇంటింటా ప్రచారంలో చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా



చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, బీఆర్ఎస్ నాయకులు



కోటపల్లి : ఎడగట్టలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

చెన్నూర్, అక్టోబర్ 27: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా అన్నారు. చెన్నూర్ పట్టణంలోని బడా హన్‌మాన్ గుడిలో పూజలు చేసిన అనంతరం 10 వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ వార్డులోని వడ్లవాడ, బ్రహ్మణవాడ, బడా హన్మాన్ టెంపుల్ వాడల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేవెల్లి మహేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుద్రబట్ల సంతోష్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, శ్రీరాముల సురేశ్, అకినేపల్లి సత్యనారాయణ, దాగం రాజు, దాగం కృష్ణమూర్తి, దాగం రాజన్న, రేవెల్లి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

**కోటపల్లిలో..**

కోటపల్లి, అక్టోబర్ 27 : కోటపల్లి మండలంలోని ఎడగట్ట గ్రామంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై ఎంపీపీ మంత్రి సురేఖ ప్రచారం చేశారు. అభయాంజనేయ స్వామి, మాంతమ్మ ఆలయాల్లో సర్పంచ్ కాయిత మల్లేశ్ ఆధ్వర్యంలో పూజలు చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా బాల్క సుమన్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని, మూడవసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఎంపీపీ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలపై ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాయిత రాజన్న, జుమిడి రాజబాపు, మంత్రి రామయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

**భీమారం మండలంలో..**

భీమారం, అక్టోబర్ 27 : ప్రభుత్వ విప్ బాల్క సుమన్ గెలుపు ప్రతి ఒక్కరూ సహకరించాలని దాంపూర్ సర్పంచ్ సంతోషం భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి మధునయ్య సూచించారు. మండలంలోని దాంపూర్, రెడ్డిపల్లి, ధర్మారం గ్రామంలో ప్రభుత్వం విడుదల చేసిన మ్యానిఫేస్టోను వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ తిరిగి తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే విప్ బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తెలిపారు.

**మందమర్రి మండలంలో..**

మందమర్రి రూరల్, సెప్టెంబర్ 27: మందమర్రి మండలంలోని వెంకటాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. జడ్పీటీసీ వేల్పుల రవి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భీమారం : దాంపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



మందమర్రి రూరల్ : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రైతు వ్యతిరేకి కాంగ్రెస్

- చెన్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్

కోటపల్లి, అక్టోబర్ 27 : రైతుబంధును ఆపాలని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని చెన్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్ అన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో రైతు బంధును ఆపాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ లేఖ రాయడాన్ని నిరసిస్తూ కోటపల్లి మండలకేంద్రంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఎన్నికలను అడ్డు పెట్టుకొని రైతన్నలకు రైతు బంధు సాయం అందకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు రైతులే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గట్టాగౌడ్, వేముల రాజం, రాగం స్వామి, రాళ్ళబండి శ్రీనివాస్, సలీం, కొంకటి సుందర్, సమ్మయ్య నాయక్, గారె రమేశ్, అజ్మీరా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లిలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు, రైతులు

## రూ.3 లక్షలు సీజ్



నగదును సీజ్ చేస్తున్న ఎస్ఐ రాజశేఖర్

రామకృష్ణాపూర్, అక్టోబర్ 27: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలింపును కట్టడిలో భాగంగా అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. స్థానిక జవహర్‌నగర్‌కు చెందిన ఎస్.కే. రషీద్ సరైన ఆధారాలు లేకుండా రూ.3 లక్షల నగదు తీసుకెళ్తుండగా పట్టుకొని సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం ఎఫ్ఎస్‌టీ టీమ్‌కు అప్పగిస్తామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు కలిగి ఉన్న రవాణా చేసిన నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

## బెల్లంపల్లి మండలంలో..



నగదును ఎఫ్ఎస్‌టీ టీం అధికారికి అందజేస్తున్న ఎస్ఐ నరేశ్

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 27: బెల్లంపల్లి మండలంలోని లంబాడీతండా రహదారిపై శుక్రవారం తాళ్లగురిజాల ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. మెట్‌పల్లి గ్రామానికి చెందిన ధరావత్ దేవాజీ వద్ద రూ 3 లక్షల నగదు లభించాయి. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్‌టీ టీమ్ అధికారి సురేఖకు అందజేసినట్లు తాళ్లగురిజాల ఎస్ఐ నరేశ్ తెలిపారు. వాహనాల తనిఖీల్లో ఏఎస్ఐ లింగన్న తో పాటు తాళ్లగురిజాల పోలీసులు పాల్గొన్నారు.

## ‘108’లో ప్రసవం

మందమర్రి/మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 27: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన శిరీష 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. శిరీషకు పురిటి నొప్పులు రావడంతో శుక్రవారం కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. కాసిపేటకు చెందిన 108 అంబులెన్స్ గ్రామానికి చేరుకుని శిరీషను మంచిర్యాలలోని మాతా, శిశు కేంద్రానికి తీసుకుని వెళ్తుండగా గంగరోడ్డు సమీపంలో పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. అంబులెన్స్‌ను ఆపి శిరీషకు వైద్యుల సూచన మేరకు ప్రసవం చేశారు. ఆడ బిడ్డ జన్మించింది. శిరీష, శిశువును వైద్యం కోసం మంచిర్యాలలోని మాతా, శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈఎంటీ డీ.ఆత్మారావు, పైలట్ ఎండీ. అసద్‌పాషాకు శిరీష కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు కృతజ్ఞతలు తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు



విప్ బాల్క సుమన్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

రామకృష్ణాపూర్, అక్టోబర్ 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెన్నూర్ నియోజక వర్గం మందమర్రి పట్టణంలో నూతనంగా కోర్టును మంజూరు చేయడంపై మందమర్రి బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం హర్షవ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను ఆయన స్వగృహం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ బాల్క సుమన్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. మందమర్రి, రామకృష్ణాపూర్ బార్ అసోసియేషన్ సభ్యులు మేకల రాజన్న, చిట్ల రమేశ్, లింగపెల్లి శరత్‌బాబు, అగడ్యూటీ సత్యనారాయణ, శ్రీరామ్, భుజంగరావు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.